# మహిళా డిగ్రీ కళాశాలలో సెమినార్లు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి17: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం సెమినార్లు నిర్వహించారు. హైదరాబాద్ లోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో సైంటిస్ట్‌గా పనిచేస్తున్న డా. సోమ శేఖర్ ఆహారపు కొరతను తీర్చడంలో వృక్షశాస్త్రం పోషిస్తున్న పాత్ర అనే అంశంపై ప్రసంగిం చారు. వెబ్‌నార్ ద్వారా కూడా విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. మహారాష్ట్ర సోలాపూర్ విశ్వవిద్యాలయం హిందీ ఆచార్యులు ప్రో.నురయ్య ఆధునిక హిందీ సాహిత్యంలో వృద్ధుల పరిస్థితి చిత్రీకరణ అనే అంశంపై ప్రసంగించారు. వారం రోజుల పాటు వివిధ పరికరాల తయారీ శిక్షణను ప్రిన్సిపాల్ పద్మావతి ప్రారంభించారు.

# ఉత్సాహంగా నాప్కిన్ తయారీ శిక్షణ



నాప్కిన్ తయారీ శిక్షణలో విద్యార్థినులు

**ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 23 (ప్రభన్యూస్)**: స్థానిక ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీలకు నాప్కిన్ తయారీ శిక్షణ ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఉమెన్ ఎంఫొర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థినీల కోసం ప్రత్యేకంగా ఈ శిక్షణ కొనసాగిస్తున్నారు.విద్యార్థినీలు నాప్కిన్ తయారుచేసి అమ్మకాలు నిర్వహించే విధంగా కమర్షియల్‌గా ప్రత్యేక ఆర్థిక తోడ్పాటు అందించేందుకు వీలుగా ఈ శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, కళాశాల విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ రాజేంద్రసింగ్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ శిభిరం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉమెన్ ఎంఫోర్‌మెంట్ సెల్ కన్వీనర్ జి అరుణ, టిఎస్‌కెసీ కో-ఆర్డినేటర్ కె నరసింహారావు, మెంటార్ కవిత తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

## యన్‌యస్‌స్ వార్షిక సంచిక ఆవిష్కరించిన జెడి. రాజేందర్ సింగ్



ఖమ్మంబ్యూరో,ఫిబ్రవరి 21 (జనంసాక్షి) ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ను ఫిబ్రవరి 20 వ తేదీ సాయంత్రం 5 గంటలకు సందర్శించారు. పదవీ విరమణ పొందిన ప్రిన్సిపాల్ యొక్క ఆడిట్ నిమిత్తం ఉన్నత విద్యా సంయుక్త సంచాలకులు జెడి. రాజేందర్ సింగ్ కళాశాలకు వచ్చారు. ఈ సందర్భంలో జాతీయ సేవా పథకం(యన్‌యస్‌స్ ) కార్యకర్తలు గత సంవత్సరం రచించిన కవితలు, కథలు, వ్యాసాలు మరియు ప్లాస్టిక్ నిషేధం పై గీసిన బొమ్మలతో కూర్చిన "వార్షిక సంచిక"ను జెడిగారిచే యన్‌యస్‌స్ కార్యనిర్వహణాధికారులు ,డాక్టర్. కె. పద్మారాణి, వ్.కృష్ణవేణి లు ఆవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు విద్యనభ్యసిస్తూ ఉన్నప్పుడే వారిలోని సృజనాత్మకత ను వెలికితీసే ఇటువంటి ప్రయత్నాలు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటాయని, ఈ ప్రయత్నాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.

6:31 am

## మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాపక్షం/ ఖమ్మం : మహిళలు విద్యా, వైద్య రంగాల్లో రాణించడమే కాకుండా చట్టాలపై కూడా అవగాహన పెంచుకుని తోటి వారికి తోడ్పాడేవిధంగా ముందంజలో ఉండాలని మహిళా న్యాయవాది, లీగల్ అడ్వాయిజర్, లీగల్ అథారిటీ మెంబరు పొలిశెట్టి పద్మావతి తెలిపారు. శనివారం ఖమ్మం ప్రభుత్వ మహిళా కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో వెంకటలక్ష్మి , కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి, కమిటీ కన్వీనర్ డా॥ గంజి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## మహిళల్లో పోరాట పటిమ ఎక్కువ

▸▸ రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంటౌన్,మార్చి8: మహిళల్లోనే నాయకత్వ లక్షణాలు, పోరాట పటిమ ఎక్కువని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా టీఆర్‌ఎస్ కార్యాలయంలో, ఎస్‌ఆర్&బీజీఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. జిల్లా టీఆర్‌ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల మహిళా సాధికార విభాగంచ ఐక్యూ, ఏసీ-తెలుగు విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కే,ఎస్,ఎస్, రత్నప్రసాద్ అధ్యక్షతను జరిగి కార్యక్రమంలో శ్రీరామభక్త గెంటేల నారాయణరావు స్మారక విశిష్ట మహిళా పురస్కారం పొందిన 13 మందికి పురస్కారాలు అందచేశారు. అలాగే వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మాతృమూర్తులను సన్మానించారు. తొలిసారి మహిళా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే నన్నారు. ఒంటరి మహిళలకు ఫించన్ ఇస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళలకు అత్యధిక రిజర్వేషన్లు అమలు చేస్తున్నది ఒక్క టీఆర్‌ఎస్ ప్రభుత్వమే నన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, మహిళా సాధికార విభాగం సమన్వయ కర్త పీ.అనిత, అనురాధ, మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జీ. పద్మావతి, తెలుగు విభాగం అధ్యక్షుడు డాక్టర్. జీ. రమేష్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# మహిళా స్వరం కవితా పోటీలు

ఖమ్మంటౌన్,మార్చి01(జనంసాక్షి)

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, మహిళా స్వరం పేరుతో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం మరియు ఎస్ఆర్ & బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం, ఐక్యూఎసిల సంయుక్త ఆధ్వర్యంలో కవితల పోటీలను నిర్వహిస్తున్నట్లు మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి.పద్మావతి, ఎస్ఆర్ & బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.యస్.యస్.రత్న ప్రసాద్‌లు ఒక ప్రకటలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన అన్ని జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. కవితలు కోవిడ్-19 ప్రపంచంలో మహిళా భవిష్యత్ సాధన అనే అంశంపై 20 పంక్తులకు మించకుండా ఉండాలని, వాటిని మార్చి 5వ తేదీ సాయంత్రం 5 గంటలలో పు 9640042032 వాట్సాప్ నెంబర్‌ఉ పోస్ట్ చేయాలన్నారు. మార్చి 8న ఎస్ఆర్ & బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో బహుమతుల ప్రధానం జరుగుతుందని తెలిపారు.




# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా 'ప్రపంచ అటవీ దినోత్సవం'



ఖమ్మం బ్యూరో, మార్చి 22 (జనంసాక్షి): అయి దు గురు అట వీ శాఖాధికారిణుల సమక్షంలో ఘనం గా "ప్రపంచ అటవీ దినోత్సవం" మా ర్చి 21 'ప్రపంచ అటవీ దినోత్సవం" ను సోమవారం ప్రభుత్వ మహిళా డి *గ్రీ కళాశాలలో ఖమ్మం జిల్లా అటవీ శాఖాధికారి (జుజూ) బి.ప్రవీణ మరి యు ఇదే కళాశాలలో విద్యనభ్యసిం చి, జిల్లాలో రేంజ్ అధికారులుగా (బీ.ఎ) పనిచేస్తున్న +. కవితా మాధురి (బీ.ఎ,టాస్క్ ఫోర్స్), నా. విజయలక్ష్మి (బీ.ఎ, మధిర), ఖ. జ్యోత్స్న(బీ.ఎ, కూసుమంచి), +. ఉమ (బీ.ఎ, అమ్మతా పురం) ల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ ఏడాది ఐక్యరాజ్య సమితి ఇచ్చిన "క్షీణిస్తున్న అడవుల పునరుద్ధరణ' నినాదంతో మహిళా కళాశాల ఆవరణలో బీ.ఎ, బీజెడ్ మరియు వృక్ష శాస్త్ర విద్యార్థులు నిరుడు నాటిన మొక్కలకు గొప్పులు తవ్వి, కలుపు మొక్కలను తొలగించి వాటిని పునరుద్ధరించారు.ఐఎఫ్ఓ ప్రవీణ మరియు బీ.ఎ లు ఆవరణలో చనిపోయిన మొక్కల స్థానంలో మొక్కలు నాటారు. కళాశాల ఆవరణ వృక్షాలతో అడవిని తలపింపచేస్తుండడంతో ఐఎఫ్ఓ హర్షాన్ని వ్యక్తం చేశారుఅనంతరం విద్యార్థులనుద్దేశించి ఐఎఫ్ఓ అటవీ శాఖ కార్యక్రమాలను వివరిస్తూ, ×ఓ పరీక్షరాయడానికి తగిన సూచనలిచ్చారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ జి. . పద్మావతి మాట్లాడుతూ ఒకే శాఖ అటవీశాఖ)లో ఈ కళాశాల పూర్వ విద్యార్థులు నలుగురు ఉన్నత స్థానాలలో ఉండడం, అందరినీ ఒకే వేదికపై కలవడం ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, కళాశాలకు గర్వకారణమన్నారు. మార్చి 22, "ప్రపంచ జల సంరక్షణా దినోత్సవం" సందర్భంగా మొక్కలకు నీటికి ఉన్న అవినాభావ సంబంధాన్ని వివరించిన వృక్ష శాస్త్ర అధ్యాపకులు .. కృష్ణవేణి, విద్యార్థుల తో ' జల సంరక్షణ ప్రతిజ్ఞ ' చేయించారు. సభలో చివరిగా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ఐఎఫ్ఓ ను, కళాశాల పూర్వ విద్యార్థులయిన బీ.ఎ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పొట్ల కృష్ణవేణి, జి. ఖ.పద్మారాణి, . అరుణ, ఖ.జాన్ మిల్టన్ లు పాల్గొన్నారు.

6:46 96%



**CA చేస్తే పీజీ చేసినట్లే**

ఇక నుంచి ఛార్టెర్డ్ అకౌంటెన్సీ (CA), కంపెనీ సెక్రటరీ (CS), కాస్ట్ అండ్ వర్క్స్ అకౌంటెంట్ (ICWA) పూర్తి చేసిన విద్యార్థులు పోస్ట్ గ్రాడ్యుయేషన్ (PG) అర్హత సాధించినట్లే. ఈ మేరకు ICAI, ICSI చేసిన విజ్ఞప్తికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (UGC) ఓకే చెప్పింది. ఈ నిర్ణయం వల్ల సీఏలు ఉన్నత విద్యలు చదువుకోవచ్చు. కంపెనీ సెక్రటరీలు కామర్స్ అనుబంధ సబ్జెక్టుల్లో PhD చేసుకోవచ్చు.

Posted

11m ago Today
2 of 34 Top Stories

# విద్య ద్వారానే సమాజాభివృద్ధి


**ప్రజాపక్షం/ ఖమ్మం :** సమాజంలో విద్య ద్వారానే వివిధ రంగాల్లో అభివృద్ధి చెంది ప్రతి ఒక్కరు ఉన్నతస్థాయికి ఎదిగేందుకు దోహదపడుతుందని రిటైర్డ్ ఆర్‌జెడి డాక్టర్ దర్శన్ తెలిపారు. సోమవారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో పూర్వ విద్యార్థినుల సంఘం సమావేశం ఆన్‌లైన్ ద్వారా నిర్వహించారు. తొలుత కళాశాల వెబ్‌సైట్‌ను పూర్వ ప్రిన్సిపాల్ డా॥ అచ్చమాంబ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దర్శన్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యార్థినులకు పూర్వ విద్యార్థినులు సహాయ సహకరాలు అందించాలని కోరారు. ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి మాట్లాడుతూ పూర్వ విద్యార్థినుల సంఘం పనితీరు బాగుందని భవిష్యత్తులో కూడా ఇదే సహాయ సహకారాలు అందించి కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినుల సంఘం కో ఆర్డినేటర్ జి. అరుణ, పి. కృష్ణవేణి, ఎన్. పద్మావతి, పి. నవీన్, చంద్రకళ పాల్గొన్నారు.




చేస్తున్నారు.

## ఆన్‌లైన్‌లో పూర్వ విద్యార్థుల సమావేశం

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆన్‌లైన్ సమావేశం సోమవారం జరిగింది. పూర్వ విద్యార్థుల వెబ్‌సైట్‌ను కళాశాల పూర్వ ప్రిన్సిపల్ అచ్చమాంబ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశ్రాంత ఆర్‌జేడీ డా.దర్శన్ మాట్లాడుతూ విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రిన్సిపల్ డా.జీ. పద్మావతి, విద్యార్థినుల సంఘం కోఆర్డినేటర్ జీ. అరుణ, పి.కృష్ణవేణి, ఎస్. పద్మావతి, ఐటీఎం మెంటర్ నవీన్, చంద్రకళ పాల్గొన్నారు.







## మహిళా డిగ్రీ కళాశాలలో పుస్తక దినోత్సవం

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యునెస్కో 'కథలు చెప్పుకొందాం'(షేర్ ఏ స్టోరీ)ని ఈసంవత్సరం థీమ్‌గా ప్రకటించింది. జిల్లాలోని ఐదు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు తాము ఎంతో ఉత్సాహంగా చదివిన, విన్న కథలను చక్కగా వినిపించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు సహ ఆచార్యులు డాక్టర్ సీతారామ్, కళాశాల అధ్యాపకులు పి.కృష్ణవేణి, డాక్టర్ కె.పద్మారాణి పాల్గొన్నారు.

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా పర్యావరణ అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు కృష్ణవేణి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సోదాహరణంగా వివరించారు.


# ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** చరిత్రలో ఏప్రిల్ 23న ప్రముఖ సాహితీవేత్తలు, విలియం వర్డ్స్‌వర్త్ షేక్స్‌స్పియర్, జోసెఫ్‌ప్లా, సెర్వాంట్స్‌లు దివంగతులు అవ్వడం మారిస్ డ్రూన్, మాన్యుయల్ మ్యూజియం, గార్సిలాస్కో, వ్లాదిమిర్ నబోకోవ్, హోల్డర్, లాక్స్‌నెస్ తదితరులు జన్మించారు. వీరి జన్మదిన సందర్భంగా శుక్రవారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పద్మావతి, ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల తెలుగు సహాచార్యులు డాక్టర్ సీతారాం పాల్గొన్నారు.



# మానవీయ విలువలను పాటించండి

**ప్రజాపక్షం/ ఖమ్మం :** మానవీయ విలువలు, లోకజ్ఞానాన్ని, సంస్కారాన్ని పాటిస్తూ విలువలకు కట్టుబడి పలువురికి సాయపడేలా ఉండాలని ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ జి.పద్మావతి తెలిపారు. మంగళవారం పద్య సాహిత్యం వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై కళాశాల విద్యార్థినులకు గూగుల్ మీట్ ద్వారా ఏర్పాటు చేసిన సమావేశంలో పలు అంశాలను వివరించి అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగు సహాయ ఆచార్యులు అవధాని మారేపల్లి వెంకటపటవర్ధన్, తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎన్. విద్యాప్రవీణ, తెలుగు అధ్యాపకురాలు మాధవి, హదాసరాణి, పి.కృష్ణవేణి, డాక్టర్ కె. పద్మారాణి, ప్రవీణ్, కె. కవిత, ఎన్. పద్మావతి, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణపై అవగాహన

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం, వృక్షశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం ఖమ్మం నగరంలోని మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పద్మావతి మాట్లాడుతూ సమాజం ప్రకృతి వనరులను దుర్వినియోగం పర్చడం వల్ల పర్యావరణంలో సమతుల్యత దెబ్బతిని తద్వారా మానవజాతి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటుందన్నారు. వాటిలో ఒకటి కోవిడ్19తో ప్రస్తుతం ప్రపంచమంత ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రతి వ్యక్తి పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వృక్షశాస్త్ర అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కృష్ణవేణి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో డాక్టర్ కె. పద్మావతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వృక్షశాస్త్ర విద్యార్థులకు ఉచిత శిక్షణ

**ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే:** ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 21నుంచి సెప్టెంబరు 6 వరకు ఎంఎస్సీ(వృక్షశాస్త్రం) ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకురాలు పి.కృష్ణవేణి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యనభ్యసిస్తూ సెప్టెంబరు 8న నిర్వహించే రాష్ట్ర ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్షలో వృక్షశాస్త్ర ప్రవేశ పరీక్ష రాయబోయే విద్యార్థులకు నేటి నుంచి 15 రోజుల పాటు రోజుకు 2 గంటల చొప్పున మొత్తం 30 గంటల పాటు విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ ఆన్‌లైన్ శిక్షణ శిబిరాన్ని శుక్రవారం కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు విజయ్‌కుమార్, స్థానిక వృక్షశాస్త్ర అధ్యాపకురాలు పి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# 30 గంటల ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభం

ఖమ్మం బ్యూరో,ఆగస్ట్20(జనంసాక్షి)

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల , ఖమ్మంలో...నేటి నుండి 6 వ తేదీ వరకు ఎం.ఎస్.సి.బోటనీ పి.జి ప్రవేశ పరీక్ష కు 30 గంటల ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. వృక్ష శాస్త్ర అధ్యాపకులు పి.కృష్ణవేణి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యానభ్యసిస్తూ సెప్టెంబర్ 8 న జరగబోయే రాష్ట్ర ఉమ్మడి పి.జి. ప్రవేశ పరీక్ష(సిపిజిఇటి)లో వృక్షశాస్త్ర ప్రవేశ పరీక్ష రాయబోయే విద్యార్థులకు ఆగస్టు 20 నుండి సెప్టెంబర్ 6 వరకు 15 రోజులలో రోజుకు 2 గంటల చొప్పున శిక్షణను ఇవ్వనున్నారు. ఈ శిక్షణా శిబిరాన్ని ఆరంభించిన కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు స్వల్ప శిక్షణతోనే అన్ని రంగాలలో రాణించగలరని, ప్రత్యేకించి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు గతం నుండి కేంద్రీయ విశ్వ విద్యాలయం తో పాటు ఉస్మానియా, కాకతీయ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాలలో పిజిని అభ్యసిస్తున్నారని, ఇట్టి శిక్షణలు మరింత మంది విద్యార్థులకు తోడ్పడతాయని వృక్ష శాస్త్ర విభాగం ఈ శిక్షణను రాష్ట్రం లోని మరింతమంది విద్యార్థులకు విస్తృత పరిచినందుకు అభినందించారు. ఈ ఆన్లైన్ శిబిరాన్ని ఆరంభించిన మహిళా కళాశాల పూర్వ ఐక్యూఏసీ మరియు వృక్షశాస్త్ర విభాగ ఇంచార్జి ప్రస్తుత సత్తుపల్లి జెవిఆర్ డిగ్రీ కళాశాల ఐక్యూఏసి అయిన డా.కె.విజయకుమార్, వృక్షశాస్త్రాన్ని సబ్జెక్ట్ గా ప్రేమించగలిగిన గలిగినవారే అభ్యసించగలరని, వాణిజ్య విలువల దృష్టితో అభ్యసించడం తగదన్నారు. ప్రవేశ పరీక్ష సిలబస్ ను వివరిస్తూ...ఏ విధంగా పరీక్షకు సన్నద్ధమవ్వాలో క్లుప్తం గా సూచించారు. ఈ ఆన్లైన్ శిక్షణా శిబిరంలో మొత్తం 30 మంది పాల్గొంటున్నారు.




## అన్ని హంగులు,అర్హతలు కలిగిన ప్రభుత్వ మహిళా డిగ్రీ ,పిజి కళాశాల.. కష్టపడి చదువుకునే ఆడపిల్లలకు కల్పతరువు..

ఖమ్మం కలా బ్యూరో,జులై07 (జనంసాక్షి)


ఉభయ ఖమ్మం జిల్లాలో ఎన్ఏఏసి-ఎ గ్రేడ్ కళాశాల, కాకతీయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలఏకైక మహిళా ప్రభుత్వ డిగ్రీ మరియు పిజి కళాశాల ఖమ్మం నడిబొడ్డులో ఉండటం, ఆహ్లాదకరమైన పరిసరాలు, అనుభవం,సుశిక్షితులైన లెక్చరర్స్ కలిగి భయంకరమైన కరోనా కాలంలో సైతం విద్యార్థినులకు నిరంతరంగా ఆన్లైన్ క్లాసులు నిర్వహించిన ఉత్తమ విద్యాలయంగా మార్చటంలో ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి పర్యవేక్షణలో విద్యార్థినుల భవిష్యత్ తీర్చిదిద్దటంలో,అధ్యాపక బృందం నిరంతరం శ్రమిస్తుంది.లెక్చరర్ల కొరత ఉన్నప్పటికీ ,ఉన్నవారే అధిక భారాన్ని కూడా లెక్క చేయకుండా నిరంతరం శ్రమిస్తూ, విద్యార్థినులు కేవలం చదువులకే పరిమితం చేయకుండా,వారిలో గల నైపుణ్యం వెలికి తీసే దిశగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. లక్షలకు ,లక్షలు ఫీజుల రూపంలో వసూలు చేస్తున్న ప్రైవేట్ కళాశాలలకు దీటుగా,విద్యాబోధన అందించే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అందుబాటులో అందించే కోర్సులు బి.ఎస్.సి. (ఫిజికల్ సైన్స్) (ఇంగ్లీష్ మీడియం) 1. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ - (ఎంపిసి) 2. మ్యాథ్స్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్ - (ఎంపీసి) 3. మ్యాథ్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ - (ఎంసిసి) 4. గణితం, గణాంకాలు, కంప్యూటర్ సైన్స్ - (ఎంఎస్‌సిఎస్) బి.ఎ (ఇంగ్లీష్ మీడియం & తెలుగు మీడియం) చరిత్ర, ఆర్థిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం ,కంప్యూటర్ అప్లికేషన్ ప్రజా పరిపాలన ,బి.కామ్ (ఇంగ్లీష్ మీడియం & తెలుగు మీడియం) (కంప్యూటర్ అప్లికేషన్) (ఇంగ్లీష్ మీడియం) బి.ఎస్.సి.(లైఫ్ సైన్స్)(ఇంగ్లీష్ మీడియం & తెలుగు మీడియం) 1. బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ - (బిజెడ్‌సి) 2. బోటనీ, జువాలజీ, కంప్యూటర్ సైన్స్ (బిజెడ్‌సి)

**మహిళా డిగ్రీ కళాశాల ప్రత్యేకతలు :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ఏకైక మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల , అత్యంత అనుభవం మరియు నైపుణ్యం కలిగిన అధ్యాపక బృందం , సువిశాలమైన తరగతి గదులు మరియు అధునాతన పరికరాలతో కూడిన ప్రయోగశాలలు, ఆర్ట్స్, సైన్స్ విద్యార్థులకు వేరు వేరుగా అతిపెద్ద కంప్యూటర్ ల్యాబ్‌లు , ఉచిత విద్య, ఉచిత హాస్టల్ సదుపాయం, విద్యార్థి పురోగతి కొరకు "మనోవికాస శిక్షణ తరగతులు నిర్వహణ" ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్ సౌకర్యం కలదు . ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక కార్యక్రమాల నిర్వహణ

పి.జి. స్థాయిలో "కేంద్రీయ విశ్వవిద్యాలయంలో" సీటు పొందిన విద్యార్థికి 50,000/- నగదు బహుమతి , అతిపెద్ద గ్రంథాలయం మరియు డిజిటల్ స్మార్ట్ బోర్డు ద్వారా ఆధునిక విద్యాబోధన , టిఎస్‌కెసి ద్వారా విద్యార్థులకు కెరియర్ కౌన్సిలింగ్ మరియు ఎంఓయు ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించుట ,ఐఎస్ఓ 9001 సర్టిఫైడ్ కలిగిన మహిళా కళాశాల జిజ్ఞాస ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులలో నైపుణ్యాలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం పొందిన గ్రూప్ కి 30,000/- నగదు బహుమతి. యువతరంగంలో భాగంగా క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కలిగిన వారిని గుర్తించి రాష్ట్ర స్థాయికి పంపించుట. ఆర్థికంగా కృంగదీస్తున్న ప్రైవేట్ కళాశాలల ఆకర్షణలకు లొంగక, ఉచితంగా విద్యనందిస్తున్న మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల పర్వం కొనసాగుతుంది. విచక్షణగా ఆలోచించి భవిష్యత్ తీర్చి దిద్దుకొనే అవకాశం విద్యార్థినులు, వారి తల్లి తండ్రులు ఆలోచించుకోవాలి.వివరాలకు

సెల్‌నెంబర్ :
9908818219,
9848238173,
8886677848,
9912726208
సంప్రదించవచ్చు.



## పీజీ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ

ఖమ్మం ఖానాపురంహవేలి, ఆగస్టు 20: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం నుంచి ఎంఎస్సీ బోటనీ పీజీ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. వృక్షశాస్త్ర అధ్యాపకురాలు కృష్ణవేణి ఆధ్వర్యంలో ఆగస్టు 20 నుంచి సెప్టెంబరు 6 వరకు 15రోజులలో రోజుకు రెండు గంటల చొప్పున ఈ శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు.ఈ శిక్షణను ఆన్‌లైన్ ద్వారా 30మంది శిక్షణ పొందుతున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.